క్లుప్తంగా

నేడు బహిరంగ వేలం

కడప అగ్రికల్చర్: జిల్లాలోని వీరపునాయుని పల్లె మండలం కొమ్మద్ది గ్రామ పరిధిలోని సర్వ రాయసాగర్ రిజర్వాయర్‌లో ఈ ఏడాది జూన్ 30వ తేదీ వరకు చేపలు పట్టుకొనుటకు 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కొమ్మద్ది సచివాలయంలో బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. ఆసక్తి గల ప్రతి ఒక్కరు తమ ఆధార్‌కార్డుతో పాటు రూ. 10 వేలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. రిజర్వాయర్ గుత్త పైకం మొత్తం రూ. 2,66,466 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

కూల్ వాటర్ క్యాన్లు వితరణ

వేంపల్లి : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు వేంపల్లి కో ఆప్షన్ మెంబర్ పగిడి పల్లె అస్సానయ్య వేసవి సందర్భంగా కూల్‌వాటర్ క్యాన్లను వితరణ చేశారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివమునెయ్యకు ఈ క్యాన్లను అందజేశారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు వైఎస్‌ఆర్ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమరనాథరెడ్డి, వికాస్ పాఠశాల కరస్పాండెంట్ నజీర్‌బాషా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికలతో చదవండి

పులివెందుల టౌన్ : విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రొఫెసర్ ఎస్వీ సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక శ్రీసాయిచైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫేర్‌వెల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటర్ విద్య అనేది విద్యార్థి దశకు, భవిష్యత్‌కు పునాదిలాంటిదన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్ గురించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'సిద్ధం' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

పులివెందుల రూరల్ : ఈనెల 11న అనంతపురం జిల్లాలో జరిగే సిద్ధం కార్యక్రమాన్ని దూదేకులు విజయవంతం చేయాలని నూరు బాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్ తెలిపారు. బుధవారం దూదేకుల సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు సంబంధించి అనంతపురంలో నిర్వహించే సిద్ధం మహాసభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మూడు జిల్లాల్లోని వైఎస్‌ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

కవ్వింపు చర్యలకు పాల్పడవద్దు

సింహాద్రిపురం : మండల పరిధిలో ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని హిమకుంట్ల, గురిజాల, బిదినంచెర్ల గ్రామాల లో ఆయన రూరల్ సీఐ బాలమద్దిలేటితో కలిసి ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేటందుకు సహకరించాలన్నారు. అలా కాదని చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే బంగారు భవిష్యత్ కోల్పోతారని హెచ్చరించారు. అనంతరం పోలింగ్ బూతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ అనీల్‌కుమార్, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

అందరికీ వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

జమ్మలమడుగు : అందరికీ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ ఎస్. ప్రమోద్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న అర్బన్‌హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం తెలుసుకుని వారికి మెరుగైన చికిత్సను అందిస్తారన్నారు. వైద్యులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్యంపై పరీక్షలను నిర్వహిస్తారన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందుల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డిలు తెలిపారు. మండలంలోని పాతసంగటిపల్లె గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, సర్పంచ్ సుజాత, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, చెన్నారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

ప్రజల మంచి కోరేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే

పులివెందుల టౌన్ : ప్రజల మంచి కోరే ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అని..మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పెద్దరంగాపురం సచివాలయ పరిధిలోని పెద్దరంగాపురం, చిన్నకొండారెడ్డి కాలనీ, పీడ బ్ల్యూడీ కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ఎంత లబ్ధి పొందారో ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు తమ ఓటును వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజుల్లా, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ కోడిరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


పథకాలను ప్రజలకు వివరిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

జగనన్ననే సీఎం చేసుకుందాం

కమలాపురం : దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని పథకాలను మన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తోందని, జగనన్ననే తిరిగి సీఎం చేసుకుందామని జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని విభరాపురం, పాచికలపాడు గ్రామాలలో వారు ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి తలుపుతట్టి వారికి ఈ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. పార్టీలు, కుల, మతాలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వివరించారు. ఈ పథకాలన్నీ తిరిగి రావాలంటే జగనన్నను సీఎం చేసుకోవాలని వారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు శ్రీలక్ష్మి, సుజాత, పావని, వెంకట సుబ్బమ్మ, రాములమ్మ, గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

నవరత్నాల రూపకర్తను ఆశీర్వదించండి

చెన్నూరు : నవరత్నాల రూపకర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, సర్పంచ్ తుంగచంద్రశేఖర్ యాదవ్‌లు ప్రజలను కోరారు. బుధవారం మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. కొండపేట గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కమలాపురం నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని ఆయనను మండల ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగిరెడ్డి, మండల కో కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ నాయకులు డి.కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


విభరాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ నాయకులు


చెన్నూరులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గృహ నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహించొద్దు

చెన్నూరు : కనపర్తి జగనన్న లే అవుట్‌లో నిర్మిస్తున్న గృహాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ అధికారులకు సూచించారు. బుధవారం కనపర్తి లే అవుట్‌లో నిర్మిస్తున్న జగనన్న గృహాలను ఆయన హౌసింగ్ డీఈ గంగన్న, ఏఈ మేనిల్‌తో కలసి పరిశీలించి మాట్లాడారు. జగనన్న ఇంటి నిర్మాణాల విషయంలో అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈనెల ఆఖరి కల్లా లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేయాలన్నారు. అలాగే స్థానిక రాజుల కాలనీ నుంచి సరస్వతినగర్, లక్ష్మీనగర్, యానాదికాలనీ, గాంధీనగర్, బెస్త కాలనీల మీదుగా రూ.45 లక్షల ఎంపీ నిధులతో జరుగుతున్న ప్రధాన డ్రైనేజీ కాలువ పనులను ఎస్‌ఈ ఎంపీ వీరన్న, డీ ఈ మురళీకొండారెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌లు పరిశీలించి మాట్లాడారు. పనులను నాణ్యతతో నిర్వహించాలన్నారు. ఏఈ వినోద్‌కుమార్ రెడ్డి, కాంట్రాక్టర్ నీలం వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

జమ్మలమడుగు : స్థానిక 14వ వార్డులో గురువారం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శిమ్ములు పాల్గొంటారని వార్డు ఇన్‌చార్జి బడిగించల చంద్రమౌళి తెలిపారు. కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బొదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్లు పగులుట, పులిపిర్లు, పేను కోరుకుట, జుట్టు వ్రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ, మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వడ్లతల ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తల నొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సంబంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి

కమలాపురం : జగనన్న లే అవుట్లలో లబ్ధిదారులకు అందిస్తున్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని కడప ఆర్‌డీఓ మధుసూదన్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఇప్పటికి ఎన్ని పూర్తి అయ్యాయి? ఎన్ని చేయాల్సిన ఉన్నాయని సిబ్బందిని ప్రశ్నించారు. మండలంలో 783 ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, ఇప్పటికి 265 పూర్తి అయ్యాయని, ఇంకా 518 పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని సిబ్బంది ఆర్‌డీఓ దృష్టికి తీసుకువచ్చారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రతి లబ్ధిదారునికి అందించే పట్టాను తప్ప రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆర్‌డీఓ ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్రమణ్యం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ రామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో టీడ్కో అధికారులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో 1584 మందికి టీడ్కో ఇళ్లు మంజూరైయ్యాన్నారు. ఇప్పటి వరకు 1045 రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు.

ప్రజలకు ఉపయోగపడేలా రైతు బజార్

పులివెందుల రూరల్ : ముద్దనూరు రోడ్డులోని వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా నిర్మించిన రైతు బజార్ రైతులకు, ప్రజలకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డిలు తెలిపారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మార్కెట్ యార్డు ఆవరణలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు బజారును ఇటీవల కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రారంభించారన్నారు. రైతులు పండించే పంటలను ఆకు కూరలు, కూరగాయలు, వివిధ రకాల పండ్లను నేరుగా ఇక్కడికి తీసుకువచ్చి విక్రయించుకోవచ్చన్నారు. తక్కువ ధరలకే రైతు బజారులో వివిధ రకాల పండ్లు, ఆకుకూరలు అందుబాటులోకి వస్తాయన్నారు. కూరగాయలు విక్రయించేందుకు 28 స్టాల్స్, నిత్యావసర సరుకులు విక్రయించేందుకు పది స్టాల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యాపారం చేసుకునే విధంగా రైతు బజారును అందుబాటులోకి తీసుకరావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ రత్నరాజ్, సూపర్‌వైజర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


రైతు బజారులో ఏర్పాటు చేసిన స్టాల్స్

నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఈనెల 9వ తేదీ నుంచి నులిపురుగుల నివారణ మందు ఆల్బెండజోల్-400ఎంజీను పంపిణీ చేయాలని నగర కమిషనర్ రాముడు, అర్బన్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నందకుమార్ తెలిపారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం తదితర లక్షణాలున్న వారిలో నులిపురుగులు ఉంటాయన్నారు. 1–19 ఏళ్ల బాల బాలికలు, యువతీ, యువకుల్లో నులిపురుగులను నివారించడానికి శుక్రవారం నుంచి అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు ఈ మందులను పంపిణీ చేయాలన్నా రు. అలాగే ఇప్పటికే అన్ని పాఠశాలలకు ఈ మందులు సరఫరా చేశామన్నారు. పాఠశాల సి బ్బంది కూడా తమ పరిధిలోని పిల్లలకు ఈ మందులను పంపిణీ చేయాలన్నారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. ఎంఈఓలు బేబి, సుభా షిణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షంషాద్ బేగం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : చిన్న పిల్లలకు నులిపురుగుల నిర్మూలన ఎంతైనా అవసరమని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక నగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైస్ చైర్మన్ హఫీజుల్లా, వార్డు కౌన్సిలర్లు శాంతమ్మ, సుజాతమ్మలతో కలిసి నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన వల్ల చిన్నారులకు చేకూరే ప్రయోజనాలు, అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈనెల 9వ తేదీన అంగన్‌వాడీ, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా విద్యార్థులకు డీ వార్మింగ్ మాత్రలు ఇస్తారన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేంపల్లి : నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని ఎంపీడీవో దివిజా సంపతి తెలిపారు. బుధవారం వైద్య సిబ్బందితో కలిసి ఆమె పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. ఈనెల 9వ తేదీన జరిగే జాతీయ నులిపురుగల దినోత్సవం సందర్భంగా ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని చూసించారు. ప్రతి ఒక పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాలలో, కళాశాలల్లో ఈ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఈ మాత్రలు వాడటం వల్ల నులిపురుగులను నివారించి ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. కార్యక్రమంలో వైద్యులు స్వాతిసాయి, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసాబేగం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత, సీహెచ్‌వో బసయ్య, ఏఎన్‌ఎం శారద, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న కమిషనర్, మెడికల్ ఆఫీసర్, ఎంఈఓలు

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రంను పరిశీలిస్తున్న అధికారులు

సింహాద్రిపురం : మండలంలోని గురిజాల, పైడిపాలెం, తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దారు భీమేశ్వరరావు, ఎంపీడీవో సల్మాన్‌రాజ్‌లు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, తదితర అంశాలను వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామాలలో రేషన్ వాహనాలు సకాలంలో ప్రజలకు బియ్యం అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు ఓబయ్య, పుష్పరాజ్ పాల్గొన్నారు.

వల్లూరు : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ అమర్‌నాథ్ బుధవారం పరిశీలించారు. వల్లూరు, తప్పెట్ల, లేబాక, పెద్దపుత్త, దుగ్గాయపల్లె, పైడికాలువ, దిగువపల్లె, గోటూరు, అంబవరం, తోల్లగంగనపల్లె తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం దిగువపల్లెలోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఆర్‌ఐ ప్రశాంత్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

జమ్మలమడుగు : ప్రతి విద్యార్థునులు మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కాలేజి కమిటీ అధ్యక్షుడు ఎంఎల్ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని బాలిక జూనియర్ కాలేజిలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కాలేజిల్లో చదువుకుని ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. ప్రతి విద్యార్థిని ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. అనంతరం న్యాయవాది మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ బాలికల చదువులు కుటుంబానికి వెలుగునిస్తాయన్నారు. కార్యక్రమంలో మైలవరం, ఎర్రగుంట్ల ప్రిన్సిపాల్స్ నాగభూషణ్‌రెడ్డి, త్రివిక్రమ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' తనిఖీ

ఎర్రగుంట్ల : స్థానిక శాంతినగర్ కాలనీలోని షాదిఖానలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వైద్య పరీక్షలను పరిశీలించారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే జగనన్న సంకల్పం

ఎర్రగుంట్ల : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే జగనన్న సంకల్పమని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. సంక్షేమ పథకాలు అదుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ వెంకటలక్షుమ్మ, కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జెక్కు చెన్నకృష్ణారెడ్డి, వార్డు నాయకులు శ్రీనివాసులు కూలయప్ప తదితరులు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించాలి

వేముల : ఆడుదాం ఆంధ్రా రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించాలని వైఎస్‌ఆర్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవిలు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయిలో విజయం సాధించిన మహిళల కబడ్డీ జట్టు, తాలూకా స్థాయిలో క్రికెట్‌లో విజయం సాధించిన పురుషుల జట్టు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఇదే పట్టుదలతో రాణించి రాష్ట్రస్థాయిలో విజయం సాధించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందుకుని పులివెందుల కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అనంతరం జిల్లాస్థాయి కబడ్డీ జట్టుకు రూ.25వేలు, తాలూకాస్థాయి క్రికెట్ జట్టుకు రూ.10వేలు చొప్పున నగదు బహుమతులను అందించారు. ఎంపీడీవో విజయరాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, లీలావతి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు వెంకటనారాయణ, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.


మహిళల క్రీడా జట్టుకు నగదు బహుమతులు అందిస్తున్న మండల ఇన్‌చార్జి, జడ్పీటీసీ

బుడ్డ శనగ, కొర్ర పంటల పరిశీలన

వీరపునాయునిపల్లె : మండలంలోని అలిదెన సచివాలయ పరిధిలో సాగులో ఉన్న బుడ్డ శనగ, కొర్ర పంటలను బుధవారం కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. బుడ్డ శనగ పంటను తుప్పు తెగులు ఆశించినట్లు గుర్తించామన్నారు. దీని గుర్తించేందుకు ఆకులపై గోదుమ రంగులో గుండ్రని చిన్న తుప్పు మచ్చలు ఏర్పడతాయని తుప్పు తెగులు ఆశించడం వలన పంట నాణ్యత, దిగుబడి తగ్గుతుందన్నారు. దీన్ని గుర్తించిన రైతులు నివారణకు ప్రోపికొనజోల్ 1 మిల్లీ లీటరు లేదా హెక్సా కొనజోల్ 2మిల్లీ లీటరుకు లీటరు నీటిని కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు. అలాగే కొర్ర పంటలో కాండం తొలుచు పురుగు అధికంగా ఉన్నట్లు గుర్తించామని దీని నివారణకు ఫ్లూబెండమైండ్ 0.25మిల్లీ లీటరు లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు, గ్రామ వ్యవసాయ సహాయకుడు బాషా, రైతులు పాల్గొన్నారు.


బుడ్డ శనగ పంటను పరిశీలిస్తున్న నరసింహారెడ్డి

గ్రామాల్లో పాడా నిధులతో వీధిలైట్లు ఏర్పాటు

– మండల సమావేశంలో జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి

వేముల : మండల వ్యాప్తంగా గ్రామాల్లో అవసరమైనచోట పాడా నిధులతో వీధిలైట్లను ఏర్పాటు చేయనున్నట్లు జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవిలు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో విజయరాఘవరెడ్డి మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి 720 వీధిలైట్లు పాడానిధులతో మంజూరు చేశారని వీటిని ఆయా పంచాయతీలలో ఎక్కడ అవసరమో గుర్తించి ఏర్పాటు చేస్తారన్నారు. ఇప్పటికే మండలంలోని రైతులకు పాడా నిధులతో సబ్సిడీ మంజూరు చేసి వ్యవసాయానికి అవసరమైన పైపులను అందజేశామన్నారు. మండలంలోని గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులను కల్పించాలని సూచించారు. రబీలో సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ పంట నమోదు చేశారని... ఈనెల 15 నాటికి ఈ క్రాప్ చేయించుకున్న రైతులందరు ఈకేవైసీ చేయించుకునేలా రైతులకు సూచించాలని వివరించారు. అంతేకాక రైతులకు అవసరమైన రసాయన ఎరువులు ఆర్‌బీకేలో అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆర్‌బీకేలలో ఉన్న ఎరువుల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలపాలన్నారు. గ్రామాల్లో అర్హులుగా ఉండి పక్కాగృహాలు లేని వారి కి పక్కాగృహాలు మంజూరు చేయాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని పక్కాగృహాలు మంజూరయ్యాయి... ఎన్ని పూర్తయ్యాయి... ఎన్ని పక్కా గృహాలకు ప్రతిపాదనలు పంపాలనే వివరాలను సంబంధిత అధికారులతో ఆరా తీశారు. మండల కేంద్రంలోని బీఎంసీ సెంటరుకు అన్ని పరికరాలు వచ్చి చేరాయని, గ్రామాల్లో పాల సేకరణపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల నుంచి రోజుకు 5వేల లీటర్ల పాల సేకరణ జరిగేలా చూడాలన్నారు. పాడి పశువులను పెంచుకునే ఆసక్తి ఉన్న వారికి బ్యాంకుల ద్వా రా రుణాలు మంజూరు చేయించి పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాడా నిధుల తో గ్రామాల్లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో పాడా నిధులు మంజూరై అసంపూర్తిగా ఉన్న పనులపై ఆరా తీశారు. అనంతరం శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో విజయరాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు లీలావతి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శివారెడ్డి, ఏవో చెన్నారెడ్డి, హౌసింగ్ ఏఈ రామసూరారెడ్డి, ఏపీవో నాగసులోచన, ఎంపీటీసీలు శివాంజలి, లక్ష్మిదేవి, బాజీజాన్, మల్‌రెడ్డి, సర్పంచులు, పంచాయ తీ కార్యదర్శులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



మండల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి

ఓటుహక్కు ద్వారా సమర్థులను ఎన్నుకోవాలి

చెన్నూరు : ఓటు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని కోటిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీంబాషా తెలిపారు. బుధవారం రామనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కోటిరెడ్డి కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లందరికీ సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం శిబిరంలో ఏడవ రోజు ఓటు నమోదు అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలందరూ ఓటు హక్కును కలిగి ఉండి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంతి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.విజయలక్ష్మిదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.